మన రాజధాని
# రక్షణ
నిజం మా బలం
బాపట్ల | గుంటూరు | పల్నాడు
బుధవారం 10 జూన్ 2026 పేజీలు : 4

## రోడ్డు ప్రమాదాల పై బాపట్లలో కీలక సమీక్ష...

**ప్రమాదాలను 25 శాతం తగ్గించడమే లక్ష్యం**

**హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ఎస్పీ ఉమామహేశ్వర్**

**బ్లాక్‌స్పాట్ల వద్ద భద్రతా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు**




బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను 25 శాతం మేర తగ్గించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ బి . ఉమామహేశ్వర అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి తో కలిసి నిర్వహించిన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ప్రమాదాల నియంత్రణ, హెల్మెట్ వినియోగం, బ్లాక్‌స్పాట్ల అభివృద్ధి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.

బాపట్ల, రక్షణా బ్యూరో




# ఈవోపై విచారణకు ఆదేశాలు...

## రక్షణ ఎఫెక్ట్‌తో కదిలిన అధికారులు..

- పూర్తి ఫైళ్లతో గుంటూరుకు ఈవో, ఏసీ పిలుపు...
- దాతలు నిధులు మాయం పై డీసీ సీరియస్...
- సీఎం లో కార్యాలయం ఎప్పటికప్పుడు ఆరా....

వివరాలు 2లో..

ఉమ్మడి గుంటూరు రక్షణ బ్యూరో...

సోమేశ్వర దేవాలయం, భావదేవుని ఆలయాల్లో జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్న ఆర్థిక అక్రమాల వ్యవహారంపై దేవాదాయ శాఖ ఉన్నతా ధికారులు సీరియస్‌గా స్పందించినట్లు సమాచారం. గత మూడు రోజులుగా 'రక్షణ' దినపత్రికలో వెలు వడుతున్న కథనాల ప్రభావంతో ఈవోపై విచారణకు ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. పూర్తి ఫైళ్లు, లెక్కలతో గుంటూరుకు రావాలని బాపట్ల ఈవో, ఏసీకి డీసీ ఆదేశాలు ఇచ్చి నట్లు సమాచారం. రూ.50 లక్షలకు పైగా అక్రమాలు జరిగి ఉండొచ్చన్న ఆరోపణలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారాయి.

**సోమేశ్వర, భావదేవుని ఆలయాల్లో కోట్లాది భక్తుల సొమ్ము దుర్వినియోగం అయ్యిందన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. రక్షణలో వెలుగుచూసిన కథనాలతో ఉన్నతాధికారులు అప్రమత్తమై ఈవోపై విచారణకు రంగం సిద్ధం చేశారు. పూర్తి లెక్కలతో గుంటూరుకు రావాలని డీసీ ఆదేశించినట్లు సమాచారం....**

## గడువులోగా సర్ ప్రక్రియ పూర్తి చేయాలి

**ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలు సేకరించాలి:**

**రాజకీయ పార్టీల సహకారంతో మ్యాపింగ్ నిర్వహణ**

**కలెక్టర్ ఆదేశాలు...**




జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రితిక శుక్ల అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా బీఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

నరసరావుపేట రక్షణ న్యూస్

## అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలు.

- అనుమతి లేని వెంచర్లను ఉపేక్షించం...
- స్థలాలు కొనుగోలు ముందు ధృవీకరణ తప్పనిసరి...
- ప్రజలను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు:...
- ఎమ్మెల్యే మాలకొండయ్య




చీరాల నియోజకవర్గంలో అనుమతి లేకుండా అభివృద్ధి చేస్తున్న లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హెచ్చరించారు. అక్రమ లే అవుట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు స్థలాలు కొనుగోలు చేసే ముందు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు.

చీరాల: రక్షణ న్యూస్...

10- 5- 26 rakshana_praja jyothi Medhak.qxd 6/10/2026 7:56 AM Page 2



## గడువులోగా సర్ ప్రక్రియ పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

**నరసరావుపేట రక్షణ న్యూస్**

జూన్ 9:జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రితిక శుక్ల అధికారులకు సూచించారమంగళవారం క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సంజన సిన్హా , ఎన్నికల అధికారులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న బీఎల్వోలు తప్పనిసరిగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలు సేకరించాలని ఆదేశించారు. సేకరించిన వివరాలను 2002 ఓటరు జాబితాతో క్షుణ్ణంగా మ్యాపింగ్ చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) కూడా ఈ ప్రక్రియపై సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఆయా నియోజకవర్గాల ఈఆర్వోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మ్యాపింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా వారి సహకారం తీసుకోవాలని ఆదేశించారు.అన్ని ఈఆర్వోలు తమ లాగిన్‌లను స్వయంగా ఉపయోగించాలని, ఇతరులకు అప్పగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.బీఎల్వోలకు సెలవులు మంజూరు చేసే విషయంలో ఏఈఆర్వోలు జాగ్రత్తగా వ్యవహరించాలని, అవసరమైతే మాత్రమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలోని ఎన్నికల డీటీల పూర్తి వివరాలను కూడా వెంటనే అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బీఎ ల్వోలు, బీఎల్ఏల సహకారంతో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్య మని, ప్రతిఅధికారిబాధ్యతాయుతంగావ్యవహరించాలని సూచించారు.

## అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలు...

**చీరాల: రక్షణ న్యూస్...**

చీరాల నియోజకవర్గ పరిధిలో అనుమతి లేకుండా అభివృద్ధి చేస్తున్న లే అవుట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని లే అవుట్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సంబంధిత శాఖల అనుమతులతోనే చేపట్టాలని పేర్కొన్నారు.ఇటీవల చీరాల పరిసర ప్రాంతాల్లో అక్రమ లే అవుట్లు పెరుగుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అనుమతులు లేకుండా స్థలాల విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు స్థలాలు కొనుగోలు చేసే ముందు సంబంధిత శాఖల నుంచి లే అవుట్లకు అనుమతులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనుమతి లేని లే అవుట్లలో స్థలాలు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో చట్టపరమైన, మౌలిక వసతుల సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.ప్రజలను మోసం చేసే రియల్ ఎస్టేట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ లే అవుట్ల అభివృద్ధిని వెంటనే నిలిపివేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.చీరాల అభివృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా మాత్రమే లే అవుట్లు ఉండాలని, పట్టణ విస్తరణలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ నిర్మాణాలు, అనధికారిక లే అవుట్లను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో షైక్ రియాజ్, తహసీల్దార్ కె. గోపికృష్ణ, అర్బన్ డెవలప్మెంట్ అధికారి మధు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈవోపై విచారణకు ఆదేశాలు...

మొదటి పేజీ తరువాయి

**ఉమ్మడి గుంటూరు రక్షణ బ్యూరో...**

సోమేశ్వర దేవాలయం, భావదేవుని ఆలయాల్లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్థిక అక్రమాల వ్యవహారం ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. 'రక్షణ' దినపత్రికలో వరుస కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం. ముఖ్యంగా ఈవో పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతుండటంతో విచారణకు ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది.ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి ఫైళ్లు, ఖర్చుల లెక్కలు, వౌచర్లు, బ్యాంకు లావాదేవీల వివరాలతో వెంటనే గుంటూరుకు రావాలని బాపట్ల ఈవో, ఏసీకి డీసీ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. దీంతో దేవాదాయ శాఖలో తీవ్ర కలకలం నెలకొంది.సోమేశ్వర దేవాలయంలో సుమారు రూ.10 లక్షల వరకు అనుమానాస్పదంగా నిధులు డ్రా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ నిధులు ఎక్కడ వినియోగించారు..? ఎలాంటి పనులకు ఖర్చు చేశారు..? సంబంధిత రికార్డులు ఎందుకు స్పష్టంగా లేవన్న అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా భావదేవుని ఆలయానికి సంబంధించిన పూర్తి లెక్కలు ఇప్పటి వరకు సమర్పించలేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. తూర్పు సత్రానికి సంబంధించిన నిధుల వినియోగంలో భారీ అవకతవకలు జరిగి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పనులు చేయకుండానే బిల్లులు క్లియర్ చేశారా..? నిధులు మళ్లించారా..? అనే కోణంలో కూడా విచారణ సాగుతున్నట్లు సమాచారం.ఈ మొత్తం వ్యవహారంలో రూ.50 లక్షలకు పైగా అవినీతి జరిగి ఉండొచ్చన్న ప్రచారం ఇప్పుడు దేవాదాయ శాఖలో తీవ్ర చర్చకు దారితీసింది. రక్షణలో వచ్చిన కథనాల ఆధారంగా పాత రికార్డులు, బ్యాంకు లావాదేవీలు, ఖర్చుల వివరాలను అధికారులు తిరిగి పరిశీలిస్తున్నట్లు తెలిసింది.ఈ కేసుపై సీఎం కార్యాలయం కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. సీఎంఓ నుంచి నేరుగా వివరాలు సేకరిస్తున్నారని, కేసు పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని జిల్లా అధికారులకు ఆదేశాలు వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు పూర్తి స్థాయి సమాచారం సేకరణలో నిమగ్నమయ్యారు.ప్రస్తుతం గోరంట్ల వెంకటేశ్వరస్వామి దేవాలయం లో ఈవోగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు పేరు కూడా ఈ వ్యవహారంలో వినిపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వరుస కథనాలు వెలువడుతుండటంతో కొంతమంది పెద్దలను కలిసి వ్యవహారాన్ని చక్కదిద్దుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.డ్రా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిధులను తిరిగి చెల్లించేందుకు కూడా సిద్ధపడినట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎలాంటి శాఖాపరమైన చర్యలు లేకుండా వ్యవహారాన్ని సర్దుబాటు చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. సీఎంఓ నుంచి కూడా ఆదేశాలు రావడంతో డీసీ స్థాయిలోనే విచారణ వేగవంతమవుతున్నట్లు తెలుస్తోంది.భావదేవుని ఆలయం, తూర్పు సత్రానికి సంబంధించిన పూర్తి లెక్కలు బయటకు వస్తే మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. భక్తుల సొమ్ముతో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల పై బాపట్లలో కీలక సమీక్ష..

మొదటి పేజీ తరువాయి

**బాపట్ల, రక్షణా బ్యూరో**

జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి బాపట్ల జిల్లా ఎస్పీ బి . ఉమామహేశ్వర సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ణతీ. వినోద్ కుమార్ వి , ఎస్పీ సంయుక్త అధ్యక్షతన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా హైవేలపై ఉన్న డాబాలు, హోటళ్లు, వాణిజ్య కేంద్రాల వద్ద రోడ్లపైనే వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే హైవేల పక్కన తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకునే వారివల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. రహదారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.జాతీయ రహదారులపై టోల్ ప్లాజాలు, పెట్రోల్ బంకులు, కీలక కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫీడ్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్లు, జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని హైవే, ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. దీనివల్ల ట్రాఫిక్ పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా మారడంతో పాటు ప్రమాదాల నివారణకు కూడా సహకారం అందుతుందని తెలిపారు.జిల్లాలోని జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరిగిన 20 బ్లాక్‌స్పాట్లను గుర్తించినట్లు ఎస్పీ వెల్లడించారు. అదేవిధంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న మరో 78 ప్రమాదకర ప్రదేశాలను కూడా గుర్తించామని తెలిపారు. మొత్తం 98 ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్‌లు, లైటింగ్, బ్లింకింగ్ లైట్లు, వాటర్ బ్యారికేడ్లు తదితర భద్రతా పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

ఏప్రిల్ 1వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్న "శిరోరక్ష -- ప్రాణరక్ష" కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, అయినప్పటికీ హెల్మెట్ ధరించే వారి శాతం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అధికారులు స్వయంగా హెల్మెట్ వినియోగిస్తే ప్రజల్లో కూడా చైతన్యం పెరుగుతుందని చెప్పారు. హెల్మెట్ ధరించడం అనేది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు.జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలోని అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేసి ప్రమాదాల తగ్గింపులో భాగస్వాములు కావాలని ఎస్పీ సూచించారు. అందరి సహకారంతో జిల్లాలో ప్రమాదాల నివారణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.జిల్లా కలెక్టర్ . వినోద్ కుమార్ వి మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న "శిరోరక్ష -- ప్రాణరక్ష" కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతోందన్నారు. ప్రజలు ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించాలని సూచించారు. బ్లాక్‌స్పాట్ల వద్ద భద్రతా చర్యలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎం . హాసిని , డీఎస్పీలు పి. జగదీష్ నాయక్, ఏ. శ్రీనివాసరావు, సీహెచ్. చంద్రమౌళి, ఎండీ. మొయిన్‌తో పాటు రవాణా శాఖ, ఆర్టీసీ, ఆర్అండ్‌బీ, హైవే, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

10- 5- 26 rakshana_praja jyothi Medhak.qxd 6/10/2026 7:56 AM Page 3



# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించే వరకు పోరాటం కొనసాగాలి

**ధరల భారంతో సామాన్యుల జీవనం అస్తవ్యస్తం**

**: కంకణాల ఆంజనేయులు**

**ముండ్లమూరు, రక్షణ న్యూస్:**



పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, అప్పటి వరకు ప్రజలు ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ముండ్లమూరు బస్టాండ్ సెంటర్లో మంగళవారం నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ ప్రజలపై అదనపు భారాలు మోపుతోందని విమర్శించారు. ఒకవైపు ఇంధన ధరలు, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతుండగా, నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజల జీవనం మరింత భారంగా మారిందన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తున్నాయని ఆరోపించారు.సీపీఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదల ప్రభావం అన్ని రంగాలపై పడుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బోడపాటి హనుమంతరావు, పంటా ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, గంగినేని సత్యనారాయణ, రాజా రమేష్, వెంకటయ్య, గోగుల నారాయణ, శ్రీను, దాసు, వెంకటేశ్వర్లు, హనుమయ్య, అంజయ్య, రవి, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన ధరల భారాలు తగ్గించే వరకు పోరాటం

**రాస్తారోకోలో సీపీఎం నేతల హెచ్చరిక**

**ముండ్లమూరు, రక్షణ న్యూస్:**




పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు హెచ్చరించారు. ధరల భారాలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ముండ్లమూరు బస్టాండ్ సెంటర్లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలోనే పలుమార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపిందన్నారు. ఇంధన, గ్యాస్ ధరల పెరుగుదలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు ధరల భారం ప్రజల జీవనాన్ని దెబ్బతీస్తోందన్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులను తగ్గిస్తే ప్రజలపై భారం కొంత మేర తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.సీపీఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నారు. ఎన్నికల హామీల మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు బోడపాటి హనుమంతరావు, పంటా ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, గంగినేని సత్యనారాయణ, బి. రాజా రమేష్, జి. వెంకటయ్య, గోగుల నారాయణ, వి. శ్రీను, యం. దాసు, పి. వెంకటేశ్వర్లు, పి. హనుమయ్య, సీహెచ్. అంజయ్య, జె. రవి, వి. నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ.. ప్రేమ, శాంతి, సేవలే జీవిత పరమార్థం

**ఆధ్యాత్మిక, సామాజిక చైతన్య సదస్సులో ఎన్. రామచంద్రారెడ్డి**

**గుంటూరు, రక్షణ న్యూస్:**




మానవసేవే మాధవసేవ అని, ప్రేమ, శాంతి, సేవలే మానవ జీవిత పరమార్థమని మానవత ఫౌండర్, సెంట్రల్ కమిటీ చైర్మన్ ఎన్. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దివంగత గుమ్మడి రాధాకృష్ణమూర్తి జ్ఞాపకార్థం "మానవసేవే మాధవసేవ" అంశంపై గుంటూరులోని బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికలో నిర్వహించిన ఆధ్యాత్మిక, సామాజిక చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపనిషత్తులు, ఆదిశంకరాచార్యుల అద్వైత సిద్ధాంతంలోని ఆధ్యాత్మిక భావాలను వివరించారు. ప్రతి జీవిలోనూ భగవంతుడు ఉన్నాడని, ప్రేమతో కూడిన జీవన విధానమే నిజమైన ఆనందానికి మార్గమని చెప్పారు. ధన సంపాదన అవసరమే అయినప్పటికీ ధన వ్యామోహం ప్రమాదకరమని, సమాజంలో ఆపదలో ఉన్నవారికి సేవ చేయడం ద్వారా జీవితానికి పరమార్థం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.మరో ముఖ్య అతిథి, సీఐడీ డీఎస్పీ గోలి లక్ష్మయ్య మాట్లాడుతూ విలువలతో కూడిన జీవితం గడపాలని సూచించారు. మానవతా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అనేక మంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని కొనియాడారు.మానవతా సెంట్రల్ కమిటీ డైరెక్టర్ రామాంజనేయరెడ్డి, గుంటూరు చైర్మన్ పావులూరు రమేష్ సంస్థ సేవా కార్యక్రమాలను వివరించారు. సంస్థ కార్యదర్శి కె. సతీష్ మాట్లాడుతూ విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ప్రముఖ గాయకులు రమణ బృందం ఆలపించిన భక్తి, దేశభక్తి గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి. 500 మందికి పైగా భక్తులు, సేవాభిమానులు, మానవత సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అగ్రికల్చరల్ కాలేజ్ డాక్టర్ ఎన్టీఆర్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అగ్రికల్చరల్ ఫామ్ నందు పనిచేస్తున్న టైం స్కేల్ వర్కర్లు కి గత మూడు నెలలుగా జీతాలు అందక ఇంట్లోని పరిస్థితి దుర్భర ంగా ఉండటంతో కార్మికులంతా ఐక్యమై అగ్రికల్చరల్ కాలేజీ ఎదుట నిరసన కార్యక్రమం తెలియజేశారు. యూనివర్సిటీ అధికారులు తక్షణమే ఈ జీతాలను పరిశీలించి 10 లేదా15 రోజుల్లోపు వేయకుంటే లాంగ్ ఫామ్ గుంటూరు నందు రాష్ట్రం లో ఉన్నటువంటి యూనివర్సిటీలో పనిచేసే వర్కర్లు అందరూ ఏకమై సమ్మె చేస్తామని హెచ్చరిస్తా ఉన్నాం. మా కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకొని యూనివర్సిటీ అధికారులు తక్షణమే జీతాలు వేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమం రాష్ట్రంలో ఉన్న అన్ని కళాశాలలో మరియు రీసెర్చ్ స్టేషన్ల ఎదుట జరిగినది. ఈ కార్యక్రమంలో కందుల నిరంజన్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు, సిహెచ్ బాబు రాష్ట్ర కార్యదర్శి మిగిలిన కార్మికులు అంతా పాల్గొన్నారు.

## సంబేపల్లి పోలీసుల తీరుపై ఎస్పీకి ఫిర్యాదు



సంబేపల్లి మండల గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో విగ్రహాల చోరీపై తాము ఇచ్చిన ఫిర్యాదుపై స్థానిక పోలీసులు సరిగా స్పందించడం లేదని వారు ఆరోపించారు. అంతేకాకుండా కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొంటూ, మదనపల్లి పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ వేదికగాఎస్పీనిన్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

**ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్**

**ముండ్లమూరు, రక్షణ న్యూస్:**



ముండ్లమూరు మండలంలోని మారెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు రక్తం, షుగర్, హెచ్ఐవీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందజేశారు.వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భధారణ సమయంలో పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.గర్భిణులు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు.

## ఆరుగురికి కారుణ్య నియామక పత్రాలు

**ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలి: కలెక్టర్**

**గుంటూరు, రక్షణ న్యూస్:**



ఆరుగురు అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ సి. యం. సాయి కాంత్ వర్మ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. కార్మిక శాఖ, పోలీస్ శాఖ, ఎన్‌సీసీ తదితర విభాగాల్లో నియామకాలు పొందిన వారికి ఉత్తర్వులను అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగాన్ని బాధ్యతాయుతంగా, అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వ సేవల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని ఆకాంక్షించారు.నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

10- 5- 26 rakshana_praja jyothi Medhak.qxd 6/10/2026 7:56 AM Page 4



# చల్ల గోవిందమ్మకు నివాళి

## పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి



**నకరికల్లు, రక్షణ న్యూస్:**

నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన చల్ల వెంకటేశ్వర్లు భార్య గోవిందమ్మ అనారోగ్య కారణాలతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మంగళవారం దేచవరం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లారు. గోవిందమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపా రు. మండల కన్వీనర్ రాఘవరెడ్డి, కొండ శ్రీని వాసరెడ్డి, భవనం రమణారెడ్డి, ఏరువ పెద్ది రెడ్డి, శ్యామల శ్రీనివా సరెడ్డి, దొడ్డ బ్రహ్మారెడ్డి, దొండేటి కోటి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.ద

# గుంటూరులో వేగవంతంగా 'యోగాంధ్ర-2026' కార్యక్రమాలు

## 3,518 మందికి శిక్షణ.. 1,849 కేంద్రాల ఏర్పాటు



**గుంటూరు, రక్షణ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'యోగాంధ్ర-2026' కార్యక్రమాలను గుంటూరు నగరంలో మరింత వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. నగర ప్రజల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా రంగంలో నిపుణులైన మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఒక్కో సచివాలయానికి 17 మంది చొప్పున మొత్తం 3,518 మంది శిక్షకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన వారు ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు నగరంలో 1,849 కేంద్రాలను గుర్తించినట్లు చెప్పారు. సచివాలయాల పరిధిలో విద్యార్థులు, యువత భాగస్వామ్యంతో యోగాసనాలు, చిత్రలేఖనం, నినాదాల రచన, పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఇప్పటికే 912 మంది పాల్గొన్నారని వెల్లడించారు. 'యోగాంధ్ర' ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు పౌరుల నమోదు కార్యక్రమాన్ని కూడా వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు యోగాంధ్ర-2026 కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. నగరాన్ని ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

# మూడో వారంలోకి 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

## నగర పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం: కమిషనర్ మయూర్ అశోక్



**గుంటూరు, రక్షణ న్యూస్:**

నగరంలో పారిశుద్ధ్య రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం విజయవంతంగా మూడో వారంలోకి అడుగుపెట్టిందని నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు ఇంటి వద్దనే తడి, పొడి, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా విభజించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. సోర్స్ స్థాయిలోనే వ్యర్థాల విభజన జరగడం వల్ల చెత్త నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు. హోటళ్లు, కళాశాలలు, విద్యాసంస్థలు, పెద్ద అపార్ట్‌మెంట్లు 'బల్క్ వేస్ట్ జనరేటర్' నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ఎక్కువ మొత్తంలో చెత్త ఉత్పత్తి చేసే సంస్థలు తమ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఇంటింటికీ చెత్త సేకరణ, మార్కెట్ ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమాలు, అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, చేపలు, మాంసం మార్కెట్లలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలతో పాటు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, వ్యర్థాలను తగులబెట్టడం వంటి చర్యలపై జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు. నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వర్తక సంఘాలు ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి

## యోగాతో ఆరోగ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపు: కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల, రక్షణ న్యూస్:**

ప్రతి రోజు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవన విధానంలో సానుకూల మార్పులు వస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాపట్ల నగర వనంలో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. యోగా గురువు చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఒత్తిడి, ఆందోళనలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద యోగా అని, వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడిని తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించగా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నగర వనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారుడీఆర్వో జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్. విజయమ్మ, నోడల్ అధికారి చంద్రశేఖర్, డీఎఫ్‌వో రవిశంకర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు సేవలందించిన ఇన్స్పెక్టర్లకు ఘన సన్మానం

## రబ్బానీ, ఉస్మాన్ భాష సేవలను కొనియాడిన హజ్ కమిటీ



**విజయవాడ, రక్షణ న్యూస్:**

పవిత్ర హజ్ యాత్ర సందర్భంగా యాత్రికులకు విశిష్ట సేవలు అందించిన హజ్ ఇన్స్పెక్టర్లు రబ్బానీ, ఉస్మాన్ భాషలను ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ఘనంగా సన్మానించింది. విజయవాడలోని హజ్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభలో కమిటీ చైర్మన్ హసన్ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ ఈవో గౌస్ పీరా సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హసన్ భాష మాట్లాడుతూ కేంద్ర హజ్ కమిటీ ఎంపిక చేసిన రబ్బానీ, ఉస్మాన్ భాషలు మక్కా, మదీనాల్లో హజ్ యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలందించారని ప్రశంసించారు. యాత్రికుల సంక్షేమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించారని తెలిపారు. యాత్రికుల సేవలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించామని, హజ్ యాత్ర ముగించుకుని వచ్చిన పలువురు యాత్రికులు కూడా వారి సేవలను అభినందించారని పేర్కొన్నారు. దేవుని సన్నిధిలో సేవ చేయడం గొప్ప అదృష్టమని, ఆ బాధ్యతను వారు సమర్థవంతంగా నిర్వర్తించారని కొనియాడారు. ఈవో గౌస్ పీరా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో రాత పరీక్షలు, సేవా దృక్పథం వంటి అంశాల ఆధారంగా ఇన్స్పెక్టర్లను ఎంపిక చేసిందన్నారు. సుమారు 40 రోజులపాటు యాత్రికులకు సేవలందిస్తూ వారి సంక్షేమాన్ని కంటికి రెప్పలా కాపాడారని తెలిపారు. అనంతరం చైర్మన్ హసన్ భాష, ఈవో గౌస్ పీరా కలిసి రబ్బానీ, ఉస్మాన్ భాషలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సన్మానానికి స్పందించిన రబ్బానీ, ఉస్మాన్ భాషలు హజ్ యాత్రికులకు సేవ చేసే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల్లో చైతన్యం

**చందోలు రక్షణ న్యూస్**

పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు గ్రామంలో చందోలు ఎస్సై కె. మాధవరావు ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా కాలినడక గస్తీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, రహదారుల వెంట పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడి వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించిన ఎస్సై మాధవరావు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని, రోడ్డు ప్రమాదాల సమయంలో తీవ్ర గాయాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అలాగే మహిళలపై జరుగుతున్న నేరాలు, వేధింపులు మరియు అత్యాచారాల నివారణకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం



వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్సై మాధవరావు పేర్కొన్నారు.ఈ కాలినడక గస్తీ ద్వారా రోడ్డు రవాణా భద్రత, హెల్మెట్ వినియోగం, మహిళల రక్షణ, మత్తు పదార్థాల నివారణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు.

# యువకుడు హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**వినుకొండ రక్షణ న్యూస్**

పల్నాడు జిల్లా వినుకొండ పట్టణ శివారులోని చెక్కవాగు సమీపంలో ఇటీవల వెలుగులోకి వచ్చిన యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రుద్రపాటి శ్రీకాంత్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం, జూన్ 2న చెక్కవాగు సమీపంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మృతుడిని మండలంలోని గోనుగుంట్లవారిపాలెంకు చెందిన పాలడుగు రాజు (21)గా గుర్తించారు.కేసును అన్ని కోణాల్లో విచారించిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం సేకరించి నిందితుడు రుద్రపాటి శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతుడు రాజు, నిందితుడు శ్రీకాంత్ మధ్య గతంలో ఏర్పడిన వ్యక్తిగత విభేదాలు, పాత గొడవలే ఈ హత్యకు




కారణమైనట్లు విచారణలో తేలిందని తెలిపారు.నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# పేద కుటుంబాలకు రోటరీ క్లబ్ సేవలందింపు




**మార్టూరు రక్షణ న్యూస్**

సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. రోటరీ క్లబ్ మార్టూరు, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో, షాక్ కంపెనీ సౌజన్యంతో, బాల కోటిరెడ్డి సహకారంతో మార్టూరు మండలంలోని పేద కుటుంబాలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో గ్యాస్ ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు.మార్టూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కే. వెంకటేష్, సీహెచ్. శ్రీనివాసరావు, ఎం. వెంకటేశ్వర్లు, ఎం. రాజ సంతోష్ కుమార్‌లకు సుమారు రూ.30 వేల విలువైన నాలుగు ఎల్‌పీజీ గ్యాస్ ఇస్త్రీ పెట్టెలను అందజేశారు. ఈ పరికరాలు వారి జీవనోపాధికి తోడ్పడి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందించడం రోటరీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక సంక్షేమ రంగాల్లో భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, జస్ట్ సాంబశివరావు, ఇంటూరి ఆంజనేయులు, కొర్రపాటి కాజారావు, షేక్ ఖాజా హుస్సేన్, వంకాయలపాటి వెంకట శేషు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సూపర్ సిక్స్ ఎక్కడ?

**మాచర్ల రక్షణ న్యూస్**



చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ మాచర్ల పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంగళవారం “చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు” కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్నాడు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నల్ల బెలూన్లను గాల్లోకి ఎగురవేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు “సూపర్ సిక్స్” పేరుతో మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా ప్రజలను నిరాశపరిచారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, యువతకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు ధరలు, మహిళలకు ఆర్థిక భరోసా వంటి హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు.రాష్ట్రంలో సంక్షేమ పాలనను పక్కనబెట్టి రాజకీయ కక్షసాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపించిన ఆయన, ప్రజల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ గ్రామాలు, వార్డుల్లో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి

**ముండ్లమూరు రక్షణ న్యూస్**



ముండ్లమూరు మండలంలోని చింతలపూడి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్న కాటూరి శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు నీటి బావిలో పడి మృతి చెందారు.గ్రామస్తుల కథనం ప్రకారం, గొర్రెలకు నీరు తాగించేందుకు వాగు వద్దకు వెళ్లిన శ్రీనివాసరావు, పశువుల కోసం తవ్విన నీటి బావి కట్టపై నిలబడి ఉండగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడిపోయారు. ఆయనను రక్షించేందుకు జేనుపల్లి సూర్యానారాయణ బావిలోకి దిగారు. అయితే పరిస్థితిని గమనించిన మీసాల శ్రీదేవి సమయస్ఫూర్తితో స్పందించి సూర్యనారాయణను సురక్షితంగా బయటకు తీసి ప్రాణాపాయం నుంచి కాపాడారు .అయితే అప్పటికే శ్రీనివాసరావు నీటిలో మునిగిపోవడంతో మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న గ్రామస్తులు మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీశారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. శ్రీనివాసరావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మద్యం మత్తులో దాడి

**ముండ్లమూరు రక్షణ న్యూస్**

ముండ్లమూరు మండలంలోని సుంకరవారిపాలెంలో మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ యువకుడు గాయపడ్డాడు. నగదు లావాదేవీల విషయంలో తలెత్తిన వివాదం దాడికి దారితీసినట్లు సమాచారం.స్థానికుల కథనం ప్రకారం, అన్నదమ్ముల కుమారులైన ఇద్దరు యువకులు తొలుత ఒకే బైక్‌పై గ్రామంలో తిరిగారు. అనంతరం కంభంపాటి మేజర్ కాలువ సమీపంలో నగదు విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వాగ్వాదం క్రమంగా ఘర్షణకు దారితీయడంతో చిట్టిబోయిన రాంబ్రహ్మంపై దాడి జరిగినట్లు తెలుస్తోంది.ఈ ఘటనలో రాంబ్రహ్మం తలకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే